




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 | సంచిక : 7 | పేజీలు : 4+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | గురువారం 12 సెప్టెంబర్ 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## ఆక్రమించుకోవడానికి కర్ణాటక సీఎం సీటు ఖాళీగా లేదు



- ముడా కుంభకోణం కేసులో హైకోర్టులో విచారణ
- సిద్ధూ సీఎం పదవి నుంచి తప్పుకుంటే తదుపరి సీఎం ఎవరు? అనే చర్చ
- సీఎం పదవి ఖాళీగా లేనప్పుడు కొత్తగా మరొకరు సీఎం ఎలా అవుతారన్న సిద్ధరామయ్య

హైదరాబాద్ పెన్ పవర్:ముఖ్యమంత్రి సీటు ఎవరో ఆక్రమించు కోవడానికి కర్ణాటక సీఎం సీటు ఏమీ ఖాళీగా లేదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. ముడా

వివరాలు 2లో..

## అక్రమ నిర్మాణాల కూల్చివేతపై హైడ్రా నివేదిక




- 23 ప్రాంతాల్లో 262 నిర్మాణాలను కూల్చివేసినట్లు తెలిపిన హైడ్రా
- 111.72ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామన్న హైడ్రా
- చెరువుల పరిరక్షణ కోసం ఏర్పడిన హైడ్రా

వివరాలు 2లో..



# స్వచ్ఛందంగా కూల్చేసుకోండి..

## లేదంటే మేమే కూల్చేస్తం ... ఆ బాధ్యత నాదే

- తాగే నీళ్లలో డ్రైనేజీ వదిలితే ఊకుందామా?
- చెరువులను చెరబడితే చెరసాలే!
- కోర్టు నుంచి స్టే తెచ్చుకుంటే వెకెట్ చేయిస్తం
- మీరు చేసేది ఉద్యోగం కాదు.. భావోద్వేగం
- గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపండి
- ఆ మాట ఎత్తాలంటే వెన్నులో వణుకు పుట్టాలె
- పోలీసుల పాసింగ్ అవుట్ పరేడ్ లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ పెన్ పవర్:చెరువులను చెరబట్టి ఫాంహౌస్ లను నిర్మించుకున్న వారు స్వచ్ఛందంగా తమ నిర్మాణాలను కూల్చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. లేదంటే వారికి చెరసాలే గతి అని హెచ్చరించారు. నగర ప్రజలు తాగే నీటిలో డ్రైనేజీ వదిలితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఇవాళ పోలీసుల పాసింగ్ అవుట్ పరేడ్ లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తాగు నీటి అవసరాల కోసం ఆ నాడు నిజాంనవాబు కట్టించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ చుట్టూ ఎఫ్టీఎల్ లో బఫర్ జోన్ లో ఆగర్భ శ్రీమంతులు విల్లాలు, ఫాంహౌస్ లు కట్టుకున్నారని, వాటికి డ్రైనేజీలు లేవని, ఆ డ్రైనేజీని తాగే నీళ్లలో వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి నీళ్లను ప్రజలకు అందిస్తే తాను సీఎంగా ఫెయిలైనట్టేనని సీఎం అన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో కట్టుకున్న వాళ్లు స్వచ్ఛందంగా కూల్చేసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. లేని పక్షంలో తాము కూల్చివేస్తామని, కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తెచ్చుకుంటే వెకెట్ చేయిస్తామని చెప్పారు. చెరువులను చెరబట్టిన వాళ్లను చెరసాలకు పంపడ మే తమ ప్రభుత్వ విధానమని చెప్పారు. ఆక్రమణల వల్ల వరదలు వచ్చినప్పుడు పేదలు నివసించే ఇండ్లలోకి, బస్తీల్లోకి మురికి నీరు వెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మున్నేరు వాగైనా.. వరంగల్ అయినా.. కృష్ణా తీరమైనా ఆక్రమణల వల్లే నివాస ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని అన్నారు.

**ఉద్యోగం కాదు భావోద్వేగం**

పోలీసు శాఖలో పనిచేయడమంటే ఉద్యోగం కాదని, నాలుగుకోట్ల మంది తెలంగాణ ప్రజల భావోద్వేగమని అన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ ఈ రాష్ట్రం నుంచి గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలను పారదోలేందుకు ప్రతి పోలీసూ కంకణబద్ధులు కావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పోలీసు ఉద్యోగమంటే సమయం, సందర్భం ఉండవని, వరదలొచ్చినా.. భూకంపమైనా.. ఆర్థిక నేరాలు జరిగినా ముందుండి పోరాటం చేయడమేనని అన్నారు. భవిష్యత్ తరాలకు బాటలు వేసేలా విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. గంజాయి, డ్రగ్స్ మాట ఎత్తాలంటేనే వెన్నుల్లో వణుకు పుట్టాలని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది నేరస్తుల విషయంలో కాదని, బాధితుల పట్ల స్నేహపూర్వకంగా మెదులుకోవాలని కోరారు. కాస్మోటిక్ పోలిసింగ్ .. కాంక్రీట్ పోలిసింగ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

**టీజీపీఎస్సీపై ఎలాంటి అనుమానాలు లేవు**

గత ప్రభుత్వ హయాంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని సీఎం అన్నారు. కాంగ్రెస్ వచ్చాక 30 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. మరో 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామని వివరించారు. టీజీపీఎస్సీపై నిరుద్యోగులకు ఎలాంటి అనుమానాలు లేవని సీఎం పునరుద్ఘాటించారు. గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండేదని, ప్రస్తుత ప్రభుత్వం నోటిఫికేషన్లు వరుసగా

వివరాలు 2లో..

## గోదావరి@50.6

- కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక
- అధికారుల అలర్ట్
- పరిశీలించిన మంత్రి



భద్రాచలం పెన్ పవర్: ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. అంతకంతకూ వరద ఉధృతి పెరుగుతోంది. కాగా భద్రాచలం వద్ద నిన్న సాయంత్రం 48 అడుగులుగా ఉన్న నీటిమట్టం.. ఇవాళ ఉదయానికి గరిష్టంగా 50.6 అడుగులకు చేరింది. దీంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగిస్తున్నారు. 50.6 అడుగులకు నీటిమట్టం చేరిన తర్వాత వరద ఉధృతి క్రమేపీ తగ్గుముఖం పట్టింది.

మరోవైపు గోదావరికి వస్తున్న వరదతో అధికారులు అలర్ట్ అయ్యారు. లోతట్టు గ్రామాల ప్రజలను వారిని పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఇప్పటికే ఏజెన్సీలో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.కాగా గోదావరి నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. కాగా.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలంలో రివ్యూ మీటింగ్ పెట్టారు. జిల్లా కలెక్టర్ జితేంద్ర వి పాటిల్ తో వరద ప్రవాహాన్ని పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు

## అమెరికాకు తొలి మహిళా అధ్యక్షురాలు రావచ్చు..

### కేటీఆర్ ఆసక్తికర ట్వీట్

- నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు
- తొలి డిబేట్‌లో హెూరాహెూరీగా తలపడ్డ ట్రంప్, కమలా హ్యారిస్
- ట్రంప్ విధానాలను ఎండగడుతూ దూకుడు ప్రదర్శించిన కమల
- డిబేట్‌లో ట్రంప్‌పై ఆమె చేసిన ఎదురుదాడిని మెచ్చుకున్న కేటీఆర్
- కమల నిజమైన అధ్యక్ష అభ్యర్థి అంటూ ప్రశంస



వివరాలు 2లో..

## ప్రపంచంలోని ప్రతి డివైస్ లో భారత్‌లో తయారు చేసిన చిప్ ఉండాలనేది కల



- దేశంలోనే 100 శాతం ఎలక్ట్రానిక్ తయారీ జరగాలన్న ప్రధాని మోదీ
- భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని పిలుపు
- నోయిడాలో 'సెమికాన్ ఇండియా 2024' ప్రారంభోత్సవం సందర్భంగా మోదీ వ్యాఖ్యలు

వివరాలు 2లో..

హైదరాబాద్ పెన్ పవర్: ప్రపంచంలోని ప్రతి ఎలక్ట్రానిక్ డివైస్ లో భారత్‌లో తయారు చేసిన చిప్ ఉండాలనేది తమ ఆకాంక్ష అని, దేశంలోనే 100 శాతం ఎలక్ట్రానిక్ తయారీ జరగాలన్నదే తమ కల అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో మార్ట్‌లో 'సెమికాన్ ఇండియా 2024'ను

## ఏపీ మాజీ సీఎం జగన్ కు హైకోర్టులో ఊరట



- పాస్ పోర్ట్ జారీ చేయాలంటూ కోర్టు ఆదేశాలు
- గడువును ఐదేళ్లకు పెంచుతూ తీర్పు వెలువరించిన జడ్జి
- జగన్ విదేశీ పర్యటనకు తొలగిన అడ్డంకులు

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డికి చేతకావడం లేదు...

### బీజేపీ గెలిస్తే కేసీఆర్‌కు చుక్కలు చూపించేవాళ్ళం

- రేవంత్ రెడ్డి తోపు అనుకున్నాను.. కానీ కేసీఆర్‌ను జైల్లో పెట్టడం సాధ్యం కావడం లేదని వ్యాఖ్య
- బీజేపీ గెలిస్తే అంకుశం సినిమాలో లాగా కేసీఆర్‌కు చుక్కలు చూపించేవాళ్లమన్న సంజయ్
- కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు నో ఎంట్రీ బోర్డు పెట్టారన్న బీజేపీ ఎంపీ
- హైడ్రా ఒక హైడ్రామా అంటూ వ్యాఖ్యలు



వివరాలు 2లో..

## వియత్నాంలో 'యాగి' తుపాను బీభత్సం.. 141 మంది మృతి!

- కొండచరియలు విరిగిపడటం, వరదల కారణంగా భారీ ప్రాణనష్టం
- 141 మంది మృతి, మరో 59 మంది గల్లంతు
- భారీ వరద కారణంగా ఉప్పొంగుతున్న రెడ్ రివర్, డైక్, థావో నదులు



హైదరాబాద్ పెన్ పవర్:వియత్నాంలో యాగి తుపాను బీభత్సం సృష్టిస్తోంది. కొండచరియలు విరిగిపడటం, భారీ వరదల కారణంగా ఏకంగా 141 మంది మృతిచెందారు. మరో 59 మంది గల్లంతయ్యారని వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది.

వివరాలు 2లో..

## గచ్చిబౌలిలో రేవ్ పార్టీ.. భగ్నం చేసిన పోలీసులు

### గెస్ట్ హౌస్ లో పార్టీ ఏర్పాటు చేసిన టెకీ

### టెకీలతో పాటు సినీ రంగానికి చెందిన వారు హాజరు

### పోలీసుల అదుపులో 18 మంది యువతీయువకులు

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో నిర్వహిస్తున్న రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేశారు. గెస్ట్ హౌస్ లో ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి గుట్టుచప్పుడు కాకుండా ఏర్పాటు చేసిన పార్టీకి సినీ పరిశ్రమలోని పలువురు వ్యక్తులు హాజరయినట్లు సమాచారం. గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలోని ఓ గెస్ట్ హౌస్‌లో జరిగిన ఈ పార్టీలో గంజాయి, ఈ సిగరెట్లు తదితర నిషేధిత పదార్థాలను విచ్చలవిడిగా

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# వైద్యుల సమ్మెకు పరిష్కారమెప్పుడు

కోల్‌కతా ఘటనలో జూనియర్ వైద్యుల కోణం లోనూ, ప్రజల కోణంలోనూ చూస్తే, తమ తోటి స్టాఫ్ అయినా ఒక వైద్యురాలు అత్యంత వేదనాభరితంగా, నిస్సహాయ స్థితిలో లైంగిక దాడికి గురై ప్రాణాలను కోల్పోయింది. ఇది వైద్యులూ, ప్రజలూ జీర్ణం చేసుకోలేకపోతున్నారు. పోలీసుల నుండి, ప్రభుత్వం నుండి మానవత్వంతో కూడిన స్పందన రావాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా కొన్ని ప్రయత్నాలు జరగడం జూనియర్ వైద్యులకూ, తీవ్రమైన దిగ్భ్రాంతిని కలిగించాయి. సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాల్సింది. కానీ ప్రభుత్వం తనను సస్పెండ్ చేయకుండా మరో మెడికల్ కాలేజీకి ప్రిన్సిపాల్‌గా బదిలీ చేసింది. దాంతో పాటు, బాధితురాలు ఆత్మహత్య చేసుకుందని ఆత్మహత్య కథనాలు అల్లి శవ దహనం కూడా వీలైనంత వేగం చేయించేసి డబ్బు ఆశ కూడా చూపించే ప్రయత్నాలు జరిపించడం పట్ల జూనియర్ వైద్యులకు విపరీతమైన కోపం ఉంది. అత్యాచారాలకు వ్యతిరేకంగా బలమైన చట్టం చేసినంత మాత్రాన ఇవి పరిష్కారం కావు. తమ డిమాండ్లు నెరవేరే వరకు, బాధితురాలికి న్యాయం జరిగే వరకు ఆందోళనలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ' "కోల్‌కతా పోలీస్ కమిషనర్, రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి, ఆరోగ్య సేవల విభాగం డైరెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌లను తొలగించాలి" అని వారు డిమాండ్ చేశారు. మహిళలను గౌరవించే సామాజిక, సాంస్కృతిక విప్లవం నిరంతరం జరగాలి. ప్రభుత్వం కోణంలో చూస్తే, వైద్యులు హాస్పిటల్‌కి చాలా అవసరం. పేదలే ప్రభుత్వాసుపత్రులకు వస్తారు. డబ్బున్న వారూ, మధ్యతరగతీ సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. జూనియర్ వైద్యుల సమ్మె హాస్పిటల్ సేవలో సమస్యలను తెచ్చి పెట్టింది. రోగులు సరైన ట్రీట్మెంట్ లేక నిస్సహాయ స్థితిలో పడిపోవడం కూడా జరుగుతుంది. ఓపిడీలలో సరైన ట్రీట్మెంట్ దొరకడం లేదు. ఈ కారణాలన్నీ చూపిస్తూ, ప్రభుత్వం జూనియర్ వైద్యుల్నీ, మెడికల్ ట్రైనీలనూ వెంటనే తమ పనుల్లో చేరమని అభ్యర్థిస్తోంది. ఇక ప్రభుత్వం తరఫున వాదన ఏమిటంటే, పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. కేసు సీబీఐ చేతుల్లోకి వెళ్లింది. సీబీఐ తన పని తాను చేసుకుంటోంది. కోర్టుల ఆధ్వర్యంలో కేసు నడుస్తోంది. మహిళల మీద అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారాల కోసం అపరాజిత చట్టాన్ని కూడా వీలైనంత తక్కువ సమయంలో తీసుకొచ్చింది. మహిళల సెక్యూరిటీ కోసం పాలనా పరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంది. మహిళా పోలీసుల్ని రాత్రి వేళల్లో నియమించబోతోంది. దాదాపు 7,000 మంది మూక ఆగస్టు 14 రాత్రి హాస్పిటల్ మీద పడి జూనియర్ వైద్యులను భయభ్రాంతులకు గురి చేశారు. ఇదంతా కూడా పాలనా యంత్రాంగం ఆశీర్వాదం లేకుండా జరుగుతుందా ? అన్న ప్రశ్న జూనియర్ వైద్యులకు మాత్రమే కాదు, ప్రజలకు కూడా వస్తోంది. అందుకే, జూనియర్ వైద్యులు సంబంధిత ప్రిన్సిపల్‌ని సస్పెండ్ చేయమని కోరుతున్నారు. అలానే, పూర్తిగా వైఫల్యం చెందిన పోలీస్ కమిషనర్‌ను కూడా తొలగించమని కోరుతున్నారు. దాంతో పాటు బాధితురాలికి జరిగిన అన్యాయం పట్ల సరైన న్యాయబద్ధమైన పరిష్కారం కోరుతున్నారు. ప్రభుత్వం నుండి సంతృప్తికరమైన సమాధానం రానంతవరకు సమ్మె ఆగేది లేదని జూనియర్ వైద్యులు చెబుతున్నారు. ఈ రెండు ఇలా ఉంటే, దగ్గర్లో దుర్గా పూజా కారణంగా అతిపెద్ద మార్కెట్ మిస్ చేసుకుంటున్న వ్యాపార వర్గాలు అత్యంత ఆందోళనలో ఉన్నాయి. దుర్గా పూజ ఒక పూజ మాత్రమే కాదు. కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారం. ఈ వర్గం కూడా అత్యంత ఆవేదనలో ఉంది. ఈ వ్యాపారం మీద ఎన్నో వేలమంది ఉపాధి కోసం ఆధారపడి ఉన్నారు. అందుకే ఈ వర్గం కూడా కోపంతో ఉంది. సుదీర్ఘ కాలంలో ఏ ప్రభుత్వం ఉన్నా సరే, ఏ పార్టీ ఉన్నా సరే అనైతిక శక్తులు, అవినీతికర శక్తులు ఆ పార్టీలో ప్రవేశించడం, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగించడం మనకు తెలిసిందే. నేడు బెంగాల్‌లో కూడా అదే కనిపిస్తుంది. ఉపాధ్యాయుల నియామకం విషయంలో విపరీతమైన అవినీతి ఇంతకుముందు చూశాం. అప్పుడైనా సరే, పాలకవర్గం జాగ్రత్త పడాల్సింది. దాంతో పాటు హాస్పిటల్లలోనూ, రోడ్లమీద పర్మనెంటు పోలీసుల నిర్వహణ తగ్గి, కాంట్రాక్టు సెక్యూరిటీ గార్డ్స్ నియామకం పెరిగింది. సివిక్ వాలంటీర్ల నియామకం పెరిగింది. వీరి జీతాలు చాలా తక్కువ. ఒక పెద్ద మెడికల్ కాలేజ్ పర్మనెంట్ పోలీసుల నిర్వహణలో ఉండడం వేరు. చూసీ చూడని కాంట్రాక్టు గార్డుల నియామకంలో, నిర్వహణలో ఉండడం వేరు. మన పాలకవర్గాలు చాలా రాష్ట్రాల్లో ప్రజలకు ఉచితాలను అలవాటు చేసి ప్రజల్లో ప్రశ్నించే స్వభావం, నిరసించే గుణం తగ్గించేశారు. ఇలాంటి ప్రజావ్యతిరేక ఆర్థిక విధానాలు ప్రపంచ బ్యాంకు సలహాలతో ముందుకు నడుస్తాయి. కాబట్టి, మనం వుయ్ వాంట్ జస్టిస్ అన్నప్పుడు ఒకవైపు బాధితురాలికి సరైన న్యాయం అందాలి. మరోవైపు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి హాస్పిటల్‌లోనూ సెక్యూరిటీలో కాంట్రాక్టు ఉద్యోగులను పూర్తిగా తగ్గించి పర్మనెంట్ పోలీసుల చేతుల్లోకి వెళ్లాలి. అందుకోసం, పోలీసుల నియామకాలు యుద్ధ ప్రాతిపదికన జరగాలి. మహిళల మీద అత్యాచారాలకు వ్యతిరేకంగా బలమైన చట్టం చేసినంత మాత్రాన ఇవి పరిష్కారం కావు. ప్రజా వ్యతిరేక విధానాలను తొలగించి, ప్రజానుకూల విధానాలు రావాలి. అలానే, ప్రజల్లో సామాజిక, సాంస్కృతిక చైతన్యం పెరగాలి. మహిళల పట్ల చులకన భావం, మహిళలని అవమానించే భాష వాడకం తగ్గాలి. అవతలి మహిళను గౌరవించే సంస్కృతి పెరగాలి. అందుకు నిరంతరంగా సాంస్కృతిక రంగంలో మార్పు జరగాలి. అలానే, మన సినిమాల్లో హీరోల ప్రవర్తన హీరోయిన్ పట్ల అత్యంత చులకన భావంతో ఉంటుంది. వాడే భాష కూడా అలాగే ఉంటుంది. దాన్నే బాగా ప్యాక్ చేసి ఒప్పించే తప్పుడు విలువలు అత్యంత ప్రాచుర్యంలో ఉన్నాయి. ఇలాంటి సినిమాలు చూడకుండా నిరసన తెలియజేయడం కూడా రావాలి. ఇలా సామాజిక, సాంస్కృతిక విప్లవం నిరంతరం జరగాలి. అప్పుడే వుయ్ వాంట్ జస్టిస్ ఉద్యమానికి న్యాయం జరుగుతుంది.

# రేవంత్ రెడ్డికి చేతకావడం లేదు...

# బీజేపీ గెలిస్తే కేసీఆర్‌కు చుక్కలు చూపించేవాళ్ళం

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తోపు అని అనుకున్నానని... కానీ కేసీఆర్‌ను జైల్లో పెట్టడం ఆయనకు సాధ్యం కావడం లేదని కేంద్ర సహాయమంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శేరిలింగంపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే కేసీఆర్ సంగతి చూసేవాళ్లమన్నారు. అంకుశం సినిమాలో లాగా కేసీఆర్ కుటుంబానికి చుక్కలు చూపించేవారమన్నారు. కానీ రేవంత్ రెడ్డికి చేతకావడం లేదన్నారు. ఢిల్లీకి వెళ్లి ఎవరిని పట్టుకోవాలో వారిని పట్టుకుంటే కథ క్లోజ్ అవుతుందన్నారు. ఇలాంటి విషయాల్లో కేసీఆర్ మాత్రం ఆరితేరిన వ్యక్తి అన్నారు. ఎక్కడ ఎవరి జుత్తు పట్టుకోవాలో... ఎక్కడ ఎవరి కాళ్లు పట్టుకోవాలో కేసీఆర్‌కు బాగా తెలుసునని వ్యాఖ్యానించారు.

తెలంగాణకు పట్టిన దశమ గ్రహం కేసీఆర్... ఆయన నవగ్రహ యాగాలు చేయడమేంటని వ్యాఖ్యానించారు. తమపై నాన్ బెయిలబుల్, రౌడీషీట్ కేసులు పెట్టిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. ఓ వైపు వరదలకు తెలంగాణలోని ప్రజలు అల్లాడిపోతుంటే కేసీఆర్ మాత్రం రీఎంట్రీ కోసం యాగాలు చేయడం ఏమిటన్నారు. కేసీఆర్‌కు ప్రజలు నో ఎంట్రీ బోర్డ్ పెట్టేశారని ఎద్దేవా చేశారు. అసలు కేసీఆర్ బయటకే రావడం లేదన్నారు. హైడ్రాతో మంచి జరుగుతోందా... చెడు జరుగుతోందా? కానీ ఈ అంశంపై ఆయన స్పందించలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలను కూల్చుతున్నారు సరే... మరి అనుమతులు ఇచ్చిన వారి సంగతి ఏమిటని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# అమెరికాకు తొలి మహిళా అధ్యక్షురాలు రావచ్చు..

**హైదరాబాద్ పెన్ పవర్:** నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. దీంతో రెండు ప్రధాన పార్టీలు డెమొక్రాటిక్, రిపబ్లికన్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. వరుసగా రెండోసారి గెలిచి అధికారం చేజిక్కించుకోవాలని డెమొక్రాట్లు భావిస్తుంటే.. 2020లో చేజారిన అధికారాన్ని తిరిగి సాధించాలని రిపబ్లికన్లు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్, కమలా హ్యారిస్ బుధవారం తొలి డిబేట్‌లో పాల్గొన్నారు. ట్రంప్‌తో జరిగిన ఈ ముఖాముఖి చర్చలో కమల దీటుగా బదులిచ్చారు. ఇలా ఈ డిబేట్‌లో ట్రంప్‌పై ఆమె చేసిన ఎదురుదాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. కమల నిజమైన అధ్యక్ష అభ్యర్థి అంటూ పొగిడారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. "కమలా హ్యారిస్ నిజమైన దేశాధ్యక్ష అభ్యర్థి అనిపించారు. ఈ ఏడాది చివర్లో అమెరికాకు ఆమె తొలి మహిళా అధ్యక్షురాలు కావచ్చు" అని కేటీఆర్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. దీంతో ప్రస్తుతం కేటీఆర్ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## ఆక్రమించుకోవడానికి కర్ణాటక సీఎం సీటు ఖాళీగా లేదు

- మొదటి పేజీ తరువాయి

(మైసూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ) కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. హైకోర్టులో ఈ అంశంపై విచారణ జరుగుతోంది. ముడా కుంభకోణంపై విచారణ నేపథ్యంలో ఆయన సీఎం పదవి నుంచి వైదొలిగితే తదుపరి సీఎం ఎవరు అనే చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో ఆయన స్పందించారు. కర్ణాటకలో సీఎం పదవి ఖాళీగా లేదని, దీనిపై ఇంత వరకు ఎవరూ ప్రకటన కూడా చేయలేదన్నారు. సీఎం పదవి ఖాళీగా లేనప్పుడు ఇంకా కొత్తగా ఎవరు ముఖ్యమంత్రి అవుతారు? అని ప్రశ్నించారు. తానే సీఎంగా కొనసాగుతానని, ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదన్నారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు జరగాల్సి వస్తే సీఎం పదవికి పోటీ పడుతున్న మంత్రులు, సీనియర్లను హెచ్చరించాలని రాహుల్ గాంధీకి పార్టీ నేతల బృందం లేఖ రాసింది. ఈ క్రమంలో మీడియా అడిగిన ప్రశ్నకు సిద్ధరామయ్య పైవిధంగా సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రి పదవిపై వస్తున్న ఊహాగానాలకు చెక్ పెట్టాలని కర్ణాటక కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్ భండారి, ఎమ్మెల్సీ దినేశ్ గౌలిగూడ... పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేను కోరారు.

## ప్రపంచంలోని ప్రతి డివైస్ లో భారత్‌లో తయారు చేసిన చిప్ ఉండాలనేది కల

- మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెమీకండక్టర్ల రంగానికి చెందిన ప్రతినిధులు, నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ... భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని వారిని కోరారు. భారత్‌ను సెమీ కండక్టర్ పవర్ హౌస్‌గా మార్చేందుకు చేయాల్సిందంతా చేస్తామన్నారు. దేశంలో ప్రస్తుతం త్రీ డైమెన్షనల్ పవర్ ఉందన్నారు. అనుకూలమైన ప్రభుత్వం, తయారీ రంగానికి అనుకూలమైన వాతావరణం, ఆశావహ మార్కెట్... ఈ మూడు భారత్‌లో ఉన్నాయన్నారు. టెక్నాలజీ రుచి ఏమిటో తెలిసిన ఇలాంటి మార్కెట్ మరోచోట దొరకదన్నారు. భారత్‌లో మార్కెట్ అనుకూల వాతావరణం ఉందన్నారు. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనా తట్టుకొని నిలబడగలిగే సరఫరా గొలుసు అన్నింటికీ ముఖ్యమన్నారు. అలాంటి సరఫరా గొలుసును సృష్టించేందుకు భారత్ కృషి చేస్తోందన్నారు. కరోనా సమయంలో ఈ విషయంలో

భారత్‌కు ఎదురు దెబ్బలు తగిలాయని గుర్తు చేశారు. ఇప్పుడు భారత్‌లో కనుక పెట్టుబడులు పెడితే 21వ శతాబ్దంలో చిప్స్ కొరత రానే రాదన్నారు. పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టి... విలువను సృష్టించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహకారం ఉంటుందన్నారు. చిప్ అంటే కేవలం సాంకేతికతకు మాత్రమే పరిమితం కాదని, కోట్లాదిమంది పౌరుల ఆకాంక్షలను నెరవేర్చే మాధ్యమం అన్నారు.

# ఏపీ మాజీ సీఎం జగన్ కు హైకోర్టులో ఊరట

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ చీఫ్ జగన్ కు ఏపీ హైకోర్టు ఊరట కల్పించింది. పాస్ పోర్ట్ రెన్యూవల్ విషయంలో జగన్ కు అనుకూలంగా తీర్పు వెలువరించింది. ఆయన పాస్ పోర్టును రెన్యూవల్ చేయాలని అధికారులను ఆదేశించింది. అంతేకాదు, రెన్యూవల్ టైమ్ ను ఐదేళ్లకు పొడిగిస్తూ బుధవారం తీర్పు వెలువరించింది. దీంతో జగన్ విదేశీ పర్యటనకు అడ్డు తొలగినట్లైంది.

ఏపీలో అధికారం కోల్పోయాక జగన్ కు అప్పటి వరకున్న డిప్లొమాటిక్ పాస్ పోర్ట్ నిబంధనల మేరకు రద్దయింది. దీంతో జనరల్ పాస్ పోర్ట్ కోసం ఆయన దరఖాస్తు చేసుకోగా.. ఐదేళ్ల జనరల్ పాస్ పోర్ట్ ఇవ్వాలని హైదరాబాద్ లోని సీబీఐ కోర్టు ఆదేశించింది. అయితే, విజయవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టు జగన్ పాస్ పోర్ట్ కాలపరిమితిని ఏడాదికి కుదించడంతో పాటు పలు షరతులు విధించింది. దీనిపై జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించగా.. ఐదేళ్ల గడువుతో జగన్ కు పాస్ పోర్ట్ జారీ చేయాలని తీర్పు చెప్పింది.

# వియత్నాంలో 'యాగి' తుపాను బీభత్సం.. 141 మంది మృతి!

- మొదటి పేజీ తరువాయి

ఇక మృతుల్లో 29 మంది కావో బ్యాంగ్ ప్రావిన్స్‌కు చెందినవారు, 45 మంది లావో కై ప్రావిన్స్‌కు చెందినవారు, 37 మంది యెన్ బాయి ప్రావిన్స్‌కు చెందినవారు ఉన్నట్లు తెలిపింది. క్యూయెట్ థాంగ్ కమ్యూన్ గుండా ప్రవహించే డైక్ నదికి పోటెత్తిన భారీ వరద నీటి కారణంగా పొంగిపొర్లిందని తుయెన్ క్వాంగ్ ప్రావిన్స్ స్థానిక అధికారులు మంగళవారం ధ్రువీకరించినట్లు వియత్నాం న్యూస్ ఏజెన్సీని ఉటంకిస్తూ జిన్హువా పేర్కొంది. రాజధాని హనోయిలోని రెడ్ రివర్‌పై వరద స్థాయిలు మూడో స్థాయి హెచ్చరికలను దాటాయి. బుధవారం మధ్యాహ్నానికి అత్యధిక స్థాయికి చేరుకుంటాయని నేషనల్ సెంటర్ ఫర్ హైడ్రో మెటియరోలాజికల్ ఫోర్‌కాస్టింగ్ అంచనా వేసింది. బుధవారం ఉదయం థావో నది నీటి మట్టం పెరిగి, దాని సమీప ప్రాంతాలలో వరదలు పోటెత్తుతాయని నేషనల్ సెంటర్ ఫర్ హైడ్రో మెటియోరోలాజికల్ ఫోర్‌కాస్టింగ్ హెచ్చరిక జారీ చేసింది. ఉత్తరాదిలోని నదులపై వరద నీటి ప్రభావం ఎక్కువగా ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర ప్రాంతాలలో లోతట్టు, నదీతీర ప్రాంతాల్లో వరదలు ఎక్కువగా ఉన్నాయని తెలిపింది. పర్వత ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని హెచ్చరించింది.

## స్వచ్ఛందంగా కూల్చేసుకోండి..

- మొదటి పేజీ తరువాయి

ఇస్తోందని చెప్పారు.

**మూసీ బాధితులకు 11 వేల డబుల్ బెడ్రూం ఇండ్లు**

హైదరాబాద్ విడుదల చేసిన కాలుష్య జలాలతో నల్లగొండ జిల్లా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అందుకే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ పనులు చేపడుతున్నామని సీఎం చెప్పారు. మూసీ పరీవాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న 11వేల కుటుంబాలను గుర్తించామని, వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. పేదల కష్టాలు తనకు తెలుసునని, ఏండ్ల తరబడి అక్కడే ఉంటున్న వాళ్లకు పునరావాసం కల్పిస్తామని సీఎం వివరించారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేతపై హైడ్రా నివేదిక

**హైదరాబాద్ పెన్ పవర్:** చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మించిన పలు అక్రమ నిర్మాణాలను కూల్చివేశామని హైడ్రా ప్రకటించింది. జీహెచ్‌ఎంసీ పరిధిలో 23 ప్రాంతాల్లో 262 నిర్మాణాలను కూల్చివేసినట్లు వెల్లడించింది. తద్వారా 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. చెరువుల పరిరక్షణ కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)ను ఏర్పాటు చేసింది. ఐపీఎస్ అధికారి రంగనాథ్ హైడ్రా కమిషనర్‌గా ఉన్నారు. కొన్ని రోజులుగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని పలు ప్రాంతాల్లో హైడ్రా కూల్చివేతలు చర్చనీయాంశంగా మారాయి. సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సహా పలు నిర్మాణాలను కూల్చివేసింది.

**హైడ్రా కూల్చివేతల వివరాలు...**

మాదాపూర్ సున్నం చెరువు పరిధిలో- 42 అక్రమ నిర్మాణాలు
అమీన్ పూర్ పెద్ద చెరువు పరిధిలో- 24
గగన్ పహాడ్ అప్పా చెరువు పరిధిలో- 14
దుండిగల్ కత్వా చెరువు పరిధిలో- 13
రామ్ నగరమ మణెమ్మ గల్లీ- 3 అక్రమ నిర్మాణాలు
ఇతర ప్రాంతాల్లో- 166 అక్రమ నిర్మాణాలు

## గచ్చిబౌలిలో రేవ్ పార్టీ.. భగ్నం చేసిన పోలీసులు

- మొదటి పేజీ తరువాయి

వినియోగించినట్లు తెలుస్తోంది. పక్కా సమాచారంతో దాడి చేసిన మాదాపూర్ ఎస్ వోటీ పోలీసులు.. మొత్తం 18 మంది యువతీయువకులను అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఆరుగురు యువతులు ఉన్నారని పోలీసులు తెలిపారు. వారి నుంచి 45 గ్రాముల గంజాయి ప్యాకెట్లు, ఈ సిగరెట్లు, మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఆపై వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసులు వివరించారు. ౦

## అయోమయంలో ఇద్దరు ఎమ్మెల్యేలు

**బ్యూరో రిపోర్ట్ పెన్‌పవర్ అల్లూరి జిల్లా, సెప్టెంబర్ 11:**

విశాఖ ఏజెన్సీలో వైసీపీ ఎమ్మెల్యేలుగా గెలిచిన ఇద్దరు దిక్కులేక బిక్కుబిక్కు మంటున్నారని ప్రచారం జరుగుతోంది. పార్టీ అధికారంలో లేకపోవడం, ఉమ్మడి జిల్లాలో సైతం సరైన మార్గనిర్దేశం చేసే లీడర్ కనిపించకపోవడంతో ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు విలవిలలాడుతున్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచినా సరే ప్రజలకు ఏ పని చేయాలో, ఆ పనిని అధికారులతో చేయించుకోవడంపై అవగాహన లేక అయోమయంలో ఉన్నారు. వీరిలో ఒకరు పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, మరొకరు అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం. వీరిద్దరు ఎమ్మెల్యేలుగా తొలిసారి ఎన్నికయ్యారు. రాజకీయాల్లో చాలాకాలం నుంచి ఉన్నప్పటికీ, శాసన సభ్యులుగా పని చేసే అవకాశం రాలేదు. అయితే జిల్లా వ్యాప్తంగా వైసీపీ తుడిచిపెట్టుకుపోయినా, ఏజెన్సీలోని ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం మంచి మెజార్టీతో గెలిచారు. ఐతే వైసీపీ ఘోరంగా ఓడిపోవడంతో ఈ ఇద్దరిని ప్రభుత్వంలో పట్టించుకున్న వారే లేకపోయారు. ఇక ప్రతిపక్షంగా పోరాడదామన్నా పరిమిత వనరులతో ముందుకు వెళ్లలేకపోతున్నారని చెబుతున్నారు. పాడేరు, అరకులో కూటమి అభ్యర్థులు ఓటమి పాలైనా నియోజకవర్గంలో పెత్తనం చలాయిస్తుండటంతో ఎమ్మెల్యేలుగా వారిని అడ్డుకోవడం సవాల్‌గా మారిందంటున్నారుపాడేరు ఎమ్మెల్యేగా విశ్వేశ్వరరాజుకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నా, ఎమ్మెల్యేగా తొలిసారే ఎన్నికయ్యారు. ఫలితాలు వచ్చిన దాదాపు మూడు నెలలు అవుతున్నా ఈయన అసలు బయటకు రాలేకపోతున్నారు. ప్రస్తుతం ఏజెన్సీలో కురుస్తున్న వర్షాలతో బాధితుల సమస్యలు తెలుసుకునేందుకు చురుగ్గా తిరుగుతున్న విశ్వేశ్వరరాజుకు పార్టీ పరంగా ఎలాంటి అండదండలు ఉండటం లేదని అంటున్నారు. దీంతో ప్రజా సమస్యలపై పోరాడలేక చేతులెత్తేయాల్సిన పరిస్థితి వచ్చిందంటున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినా పార్టీపరంగా విశ్వేశ్వరరాజుకు పెద్దగా సమాచారం ఇస్తున్నట్లు కనిపించడం లేదంటున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా కార్యకలాపాల్లో ఎమ్మెల్యేగా విశ్వేశ్వరరాజుకు పార్టీ నుంచి పిలుపు ఉండటం లేదని అంటున్నారు. దీంతో ఆయన కూడా ఉన్నామంటే ఉన్నానన్నట్లు తూతూ మంత్రంగా గడిపేస్తున్నారంటున్నారు. ఇక అరకు ఎమ్మెల్యే మత్స్య లింగందీ ఇదే విధమైన స్టోరీ.. ఈయనకు పార్టీ కార్యక్రమాలపై పెద్దగా సమాచారం ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో కూటమి నేతల నుంచి ఎమ్మెల్యే గట్టి సవాల్ ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పరంగా ఎమ్మెల్యేకు పెద్దపీట వేయాల్సి వున్నా, కూటమి నేతల డామినేషన్‌తో మత్స్యలింగంను ఏ కార్యక్రమానికి పిలవడం లేదంటున్నారు. దీంతో ఎమ్మెల్యేలుగా తమ ఉనికి చాటుకోవడమే ఈ ఇద్దరికీ చాలెంజింగ్‌గా మారింది. మరోవైపు టీడీపీకి చెందిన గిడ్డి ఈశ్వరి పాడేరులోను? దున్నుదొర అరుకులోనూ దూసుకుపోతుండటం ఎమ్మెల్యేలను కలవరానికి గురిచేస్తోందంటున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినా ఆ సంతోషం దక్కడం లేదని తమ అనుచరుల వద్ద వాపోతున్నారట ఇద్దరు గిరిజన ఎమ్మెల్యేలు.

# యాపిల్స్ కొనేటప్పుడు జాగ్రత్త.. పొరపాటును కూడా ఇలాంటివి కొనొద్దు!

**ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏది తినాలన్నా.. భయమేస్తుంది. కారణం కల్తీ. ఇప్పుడు పండ్లలో కూడా కల్తీ చేస్తున్నారు. రసాయనాలు కొట్టి యాపిల్స్‌ను అమ్మేస్తున్నారు. అవి తినడం వల్ల ప్రయోజనాల సంగతి పక్కన పెడితే.. నష్టాలే ఎక్కువగా ఉంటున్నాయి. మరి ఎలాంటి యాపిల్స్ కొనేటప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తల గురించి తెలుసుకుందాం. . .**



ప్రతి రోజూ ఒక యాపిల్ తింటే ఆరోగ్యంగా ఉంటారన్న విషయం అందరికీ తెలుసు. డాక్టర్లు కూడా చెబుతూ ఉంటారు. రోజుకో యాపిల్ తింటే.. అనారోగ్య సమస్యలకు, డాక్టర్‌కు దూరంగా ఉండొచ్చు. యాపిల్స్‌లో అనేక పోషకాలు ఉంటాయి. వీటిలో విటమిన్ కె. విటమిన్ సి, ఫైబర్, పొటాషియం మినరల్స్, ఫైబర్, ఇలా అన్నీ పుష్కలంగా యాపిల్ ద్వారా శరీరానికి అందుతాయి. అందుకే రోజుకు ఓ యాపిల్ అయినా తినమని చెబుతారు. యాపిల్స్ తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. అనేక సమస్యల నుంచి కాపాడుతుంది. బరువు తగ్గాలని భావించే వారిని యాపిల్ తినాలని సూచిస్తారు. కానీ 240 గ్రాముల బరువున్న ఆపిల్లో 100 మిలియన్ల బ్యాక్టీరియా ఉంటుంది. ఈ బ్యాక్టీరియా కారణంగా ఒక్కోసారి సమస్యలు తలెత్తే అవకాశం ఉందరని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాబట్టి యాపిల్ పండ్లను కొనేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. .

యాపిల్ పండ్లలో ఎక్కువ శాతం బ్యాక్టీరియా గింజల్లోనే ఉంటుంది. తర్వాత పల్ప్ బ్యాక్టీరియా ఎక్కువ గా ఉంటుంది. అయితే బ్యాక్టీరియా రెండు రకాలుగా ఉంటుంది. అందులో కొన్ని మన పేగులకు మంచి చేసే బ్యాక్టీ రియా కాగా మరికొన్ని మాత్రం అనా రోగ్య సమస్యలు సృష్టిస్తాయి. ఏదేమైన ప్రటికీ యాపిల్ కొనేముందే తాజాగా ఉందా? పాడైందా? జాగ్రత్తగా చూసి కొనాలని చెబుతున్నారు.

**బరువును బట్టి..**

చాలా మంది బరువుగా ఉండే యాపిల్స్ మంచివి అనుకుంటారు. అలా అస్సలు అనుకోకండి. మీరు రుచిగా, తియ్యగా ఉండే యాపిల్స్ తినాలి అనుకుంటే.. చిన్న పరిమాణంలో ఉండే యాపిల్స్ తీసుకోండి. ఇవి బరువు కూడా తక్కువగా ఉంటాయి. పెద్దగా ఉండే యాపిల్స్ చెడిపోయే అవకాశాలు కూడా ఉన్నాయి.

**రంగును బట్టి**

సాధారణంగా యాపిల్స్ లేత పసుపు, ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లోనే ఎక్కువగా లభ్యమవుతాయి. కానీ ఎర్రగా ఉండే యాపిల్స్ చాలా మంచివి అనుకుంటారు. వీటికే ఎట్రాక్ట్ అయి కొంటూ ఉంటారు. కానీ వాటికి ఈ మధ్య కలర్స్ కూడా వేస్తున్నారు. అయితే లేత ఎరుపు %-% ఆకు పచ్చ రంగు, పసుపు %-% ఎరుపు.. ఇలా మిక్స్ కలర్ యాపిల్సే తియ్యగా, చాలా రుచిగా ఉంటాయి. పూర్తిగా ఆకు పచ్చలో ఉండే యాపిల్స్ మాత్రం పుల్లగా ఉంటాయి. జ్యూసులకు అయితే పసుపు రంగు యాపిల్స్ బెస్ట్.

**వాసనతో..**

యాపిల్స్ నుంచి సువాసన ఎక్కువగా వస్తుంటే.. అవి చాలా తియ్యగా ఉండే పండ్లని తెలుసుకోండి. వాసన సరిగా రాకపోతే.. వాటిల్లో స్వీట్ నెస్ అనేది తక్కువగా ఉంటుంది. అయితే కొన్ని సందర్భాల్లో వాసన చూసి పండ్లను గెస్ చేయలేం.

**తాకి చూసి కొనండి:**

యాపిల్స్ ఎలా ఉన్నాయన్నది.. చూస్తేనే అర్థమువుతుంది. వాటిపై మచ్చలు, చారలు వంటివి ఉంటే అస్సలు తీసుకోకండి. అవి తక్కువగా ఇచ్చినా వేస్ట్. ఎందుకంటే అవి ఆల్రేడీ సగం పోయి ఉంటాయి. కాబట్టి పూర్తిగా మంచిగా ఉండే పండ్లనే తీసుకోండి.

## అమ్మ ప్రేమ ఆదరణ సంస్థ వృద్ధులతో ప్రత్యేకమైన అనుబంధం ఉంది: సాయిదుర్గాతేజ్



సామాజిక సేవా కార్యక్రమాలను చేసే తెలుగు హీరోల్లో సుప్రీమ్ హీరో సాయి దుర్గా తేజ్ ఒకరు. ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లో వరదల కారణంగా ప్రజలు పడుతున్న కష్టాల్ని చూసి తన వంతు బాధ్యతగా రూ.20లక్షలు ప్రకటించిన విషయం తెలిసిందే. (ఏపీ, తెలంగాణ సీఎంల రిలీఫ్ ఫండ్‌లకు చెరో రూ.10 లక్షలు) బుధవారం (సెప్టెంబర్ 11న ) హీరో సాయి దుర్గా తేజ్ విజయవాడలో పర్యటించారు. ముందుగా శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శంచుకున్నారు. అనంతరం విజయవాడ వాంబే కాలనీలో వరద బాధితులను పరామర్శించారు. వాంబే కాలనీలో అమ్మ ప్రేమ ఆదరణ సంస్థ వృద్ధాశ్రమంలో వృద్ధులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరద బాధిత వృద్ధుల సహాయార్థం రూ.2 లక్షల చెక్కును అందించారు.ఇతర సేవా సంస్థలకు రూ.3లక్షల విరాళం అందజేశారు. సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ..”వరద బాధితులను పరామర్శించేందుకు విజయవాడకు వచ్చానని, వరద ముప్పు నుంచి అందరూ త్వరగా కోలుకోవాలని దుర్గమ్మను దర్శించుకుని ప్రార్థించానని చెప్పారు. బాధితులను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానన్నారు”. ఇక ఈ విషయం తెలుసుకున్న మెగా ఫ్యాన్స్ మీ మేనమామ, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారి నుంచి సేవా గుణాన్ని పుణికిపుచ్చుకున్నావు అంటూ పోస్టులు పెడుతున్నారు. అయితే, 2019లో తన పుట్టినరోజు సందర్భంగా అమ్మ ఆశ్రమానికి సొంత భవనం కట్టిస్తానని మాటిచ్చిన సాయి దుర్గతేజ్..చెప్పినట్లుగానే 2021లో భవనం కట్టించి ఇచ్చారు. మూడేళ్ల పాటు అమ్మ అనాథాశ్రమాన్ని దత్తత తీసుకుని మొత్తం ఖర్చులన్నీ భరించారు.సాయి ధరమ్ తేజ్..తన పేరు మార్చుకున్న విషయం తెలిసిందే. ఉమెన్స్ డే సందర్భంగా తన తల్లి పేరు దుర్గను తీసుకుని సాయి దుర్గ తేజ్ గా పెట్టుకున్నట్లు ఆయనే స్వయంగా ప్రకటించాడు.

## వామ్మో.. ఎండు కొబ్బరి తింటే ఇన్ని ఉపయోగాలా..

*మొన్న కృష్ణాష్టమి.. నిన్న వినాయక చవితి.. ఇప్పుడు గణపతి నిమజ్జనం.. ఇలా వరుసగా పండుగలొస్తున్నాయి. పండుగలన్నాక ఇంట్లో పూజలు కంపల్సరీ. పూజలన్నాక కొబ్బరికాయలు కొట్టడం కూడా కామనే. అయితే చాలాసార్లు ఈ కొబ్బరి వెంటనే తినరు. అలా కొన్నిరోజులు పెట్టి ఉంచడంవల్ల పాడైపోతుంటుంది. కానీ ఈ కొబ్బరిని ఎండబెట్టుకొని.. టైం దొరికినప్పుడల్లా తినాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే ఎండు కొబ్బరితో ఎన్నో ప్రయోజనాలున్నాయట. మరి అవేంటో ఓసారి చూద్దాం..*



కొబ్బరిలోపల వాటర్ కంటెంట్ పూర్తిగా ఆవిరైపోవడం వల్ల ఎండు కొబ్బరి మరింత రుచిగా ఉంటుంది. ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటుందని, కొలెస్ట్రాల్ కూడా ఎక్కువేననే అభిప్రాయంతో చాలా మంది ఎండుకొబ్బరి తినడానికి అభ్యంతరం వ్యక్తం చేస్తారు. అయితే డ్రై కోకోనట్ వల్ల శరీరానికి కలిగే మేలు తెలిస్తే మీ అభిప్రాయాన్ని తప్పకుండా మార్చుకుంటారు. ఎండు కొబ్బరిలో ఫైబర్, కాపర్, మాంగనీస్, సెలీనియంతో పాటు అనేక పోషకాలు ఉన్నాయి. ఈ హై న్యూట్రీషినల్ వాల్యూస్ వల్ల డ్రై ఫుడ్స్ లో ఎండు కొబ్బరిని ‘ది బెస్ట్’ ఫుడ్ గా చెబుతారు. ఆరోగ్యంగా జీవించడానికి రెగ్యులర్ డైట్ లో ఎండు కొబ్బరిని కూడా భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు ఆయుర్వేద నిపుణులు. హెల్దీ లైఫ్ ను కోరుకుంటున్నట్లయితే కాంప్రమైజ్ కాకుండా ఈ రుచికరమైన ఆ రోమా డ్రై కోకోనట్ ను రోజూ తినాలని సూచిస్తున్నారు. మరి డ్రై కోకోనట్ వల్ల కలిగే హెల్త్ బెనిఫిట్స్ గురించి తెలుసుకుందాం. . .

లావు తగ్గాలంటే, ఆరోగ్యంగాచలాకీగా ఉండాలంటే లేత కొబ్బరి తినాలని డాక్టర్లు చెబుతారు. లేత కొబ్బరిలో ఎన్నో ప్రోటీన్లు, ఎంజైములు ఉంటాయి. కానీ ప్రతిరోజూ లేత కొబ్బరి దొరకడం కష్టమే కదా! నిజానికి లేత కొబ్బరి కంటే ఎండు కొబ్బరిలోనే పోషకాలు మెండుగా ఉంటాయని చెబుతున్నారు. ఎండు కొబ్బరి అరిగేందుకు కాస్త సమయం తీసుకున్నా.... దానివల్ల కలిగే ప్రయోజనాలు అన్నీఇన్నీ కావంటున్నారు పోషకాహార నిపుణులు.

**హార్ట్ హెల్త్ ..**

డ్రైకోకోనట్ లో డైటరీ ఫైబర్ అధికంగా ఉండటం వల్ల హార్ట్ కు మేలు చేస్తుంది. మగవాళ్లకు రోజుకు కనీసం 38 గ్రాములు, ఆడవాళ్లను 25 గ్రాముల డైటరీ ఫైబర్ అవసరమవుతుంది. ఇందుకోసం ఎండు కొబ్బరిని తినడమే ఉత్తమమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఈ డైటరీ ఫైబర్ వల్ల గుండె సమస్యలు దూరమవుతాయంటున్నారు.

**పురుషుల్లో వంధ్యత్వాన్ని నివారిస్తుంది:**

ఇది అపోహకాదు, వాస్తవం. డ్రైడ్ కోకోనట్లో ఉండే మినరల్స్ పురుషుల్లో వంధ్యత్వ సమస్యలను నివారిస్తుంది. ఈ విషయాన్ని కొన్ని మెడికల్ టెస్టులు, పరిశోధనల ద్వారా నిరూపించారు. అందుకు కారణం కూడా సెలీనియమే. ఇది పురుషుల్లో ఇన్ఫెర్టిలిటిని తగ్గిస్తుంది.

**రక్తహీనతను తగ్గిస్తుంది..**

మహిళలు ఒక వయస్సు వచ్చిన తర్వాత అనీమియాకు గురి అవుతుంటారు. ఐరన్ లోపం వల్ల తలెత్తే ఈ సమస్య అనేక అనారోగ్య సమస్య లకు దారితీస్తుం ది. డ్రైడ్ కోకోనట్లో ఐరన్ పుష్కలం. ఇది అనీమియాను నివారిస్తుంది.

కీళ్ల నొప్పులు దూరమవుతాయి..

ఎండు కొబ్బరి రోజూ తింటే కీళ్లనొప్పుల సమస్య ఉండదు. కొబ్బరిలో ఉండే కొన్ని ఖనిజ లవణాలు కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.

**క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది:**

ఎండు కొబ్బరిలో ఉండే న్యూటీషియన్స్ క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా పోరాడతాయి. కొలన్, ప్రొస్టేట్ క్యాన్సర్లను నివారించడంలో డ్రైడ్ కోకోనట్ ఎంతో సహాయపడుతుంది.

**జీర్ణ సమస్యలుండవు:**

మితంగా ఎండుకొబ్బరి తినడం వల్ల మలబద్ధకం, అల్సర్. హెమరాయిడ్స్ వంటి జీర్ణ సమస్యలు పరిష్కారమవుతాయి. పైగా ఎండు కొబ్బరితో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు.

**బ్రెయిన్ ఫంక్షన్ను మెరుగుపరుస్తుంది..**

డ్రై కోకోనట్ రోజూ తినేవారిలో మతిమరుపు తగ్గినట్లు ఓ పరిశోధనలో తేలింది. దీనికి కారణం.. మెదడు పనితీరును మెరుగుపర్చే పోషకాలు ఎండు కొబ్బరిలో ఉండడమేనని తేల్చారు. . అంతేకాక మెదడును ఆరోగ్యంగా ఉంచడంలో కూడా కొబ్బరిలోని పోషకాలు కీలక పాత్ర పోషిస్తాయట.

**వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది..**

ఎండు కొబ్బరిలో ఉండే మైక్రోగ్రామ్స్ వ్యాధినిరోధకశక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాక కోకోనట్ లో ఉండే సెలీనియం అనే ప్రోటీన్ కూడా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఫలితంగా వ్యాధుల బారిన పడే అవకాశాలు చాలావరకు తగ్గుతాయి.

## స్కూల్‌లో అసాంఘిక కార్యకలాపాలు, ర్యాగింగ్‌పై నిర్లక్ష్యం.. ABVP విద్యార్థి సంఘాల ధర్నా



**కుత్బుల్లాపూర్:** హైదరాబాద్ లోని ఓ స్కూల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నా.. ర్యాగింగ్ పేరుతో విద్యార్థులను వేధిస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ ABVP విద్యార్థి సంఘాలు ధర్నాకు దిగాయి. కుత్బుల్లాపూర్ పరిధి మైసమ్మగూడలోని DRS ఇంటర్నేషనల్ స్కూల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, అలాగే పాఠశాలలో జరుగుతున్న ర్యాగింగ్ విషయాల్ని దాచి పెడుతున్న స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి తండ్రులతో కలిసి ABVP విద్యార్థి సంఘాల ధర్నా చేశారు. విద్యార్థి సంఘం నాయకులు స్కూల్ ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

## స్విగ్గీ, జొమాటో లాంటి వర్కర్లకు త్వరలో కేంద్రం గుడ్‌న్యూస్!



గిగ్ ఎకానమీ వర్కర్లకు త్వరలో సెంట్రల్ గవర్నమెంట్ తీపికబురు చెప్పనుంది. దేశంలోని 7.7 మిలియన్ల మంది గిగ్ వర్కర్ల కోసం కేంద్ర ప్రభుత్వం సోషల్ సెక్యూరిటీ స్కీం ప్రకటించే ఛాన్స్ ఉందని కొన్ని వార్తలు వినిపిస్తున్నాయి. డెలివరీ బాయ్స్, ఫ్రీలాన్స్ వర్కర్లు, ఇతన అసంఘటిన రంగంలో పని చేస్తున్న కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ వంటి సామాజిక భద్రత ప్రయోజనాలను కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. అందుకు వారి వేతనం నుంచి 1 లేదా 2 శాతం తీసుకుంటారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకోవడం, ప్రధానమంత్రి పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17న ఈ పథకాన్ని ప్రారంభించవచ్చని ప్రభుత్వ వర్గంలో చర్చ నడుస్తోంది.

గిగ్ కార్మికుల కోసం సామాజిక భద్రతా స్కీం బ్లూప్రింట్ ప్రధాన మంత్రి కార్యాలయం (%పీమో%)కు వచ్చినట్లు సమాచారం. ఈ పథకాన్ని ఖరారు చేసేందుకు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవియా సెప్టెంబర్ 7న అధికారులతో సమావేశమైనట్లు కూడా తెలుస్తోంది. గిగ్ ఎకానమీ ప్లాట్‌ఫారమ్‌లు, అగ్రిగేటర్లతో మీటింగ్ ఇంకా పెండింగ్ లో ఉంది. క్యాబినెట్‌కు సమర్పించడానికి ప్రణాళిక సిద్ధంగా ఉందని అధికారులను నేషనల్ న్యూస్ ఛానల్స్ చెప్తున్నాయి. ఈ పథకం గురించి పూర్తి సమాచారం ఇంకా ప్రకటించలేదు. ఈ శ్రమ్ పోర్టల్ లో గిగ్ ఎకానమీ కార్మికులు రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం 30 కోట్ల మంది ఈ శ్రమ్ పోర్టల్ లో వారి పేర్లు నమోదు చేసుకున్నారు. లేబర్ చట్టాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆయా గిగ్ ఎకానమీ కంపెనీలతో చర్చించాక స్కీం వివరాలు తెలుస్తాయి.

## భారీ నష్టాల్లో ముగిసిన భారత స్టాక్ మార్కెట్

**398 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్**

**51 వేల పాయింట్ల వద్ద ముగిసిన నిఫ్టీ**

**నష్టాల్లో ముగిసిన టాటా స్టీల్స్, రిలయన్స్, మహీంద్రా, విప్రో స్టాక్స్**




దేశీయ స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. ప్రపంచ మార్కెట్లు బలహీనంగా ముగియడంతో భారత ఈక్విటీ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 398 పాయింట్లు క్షీణించి 81,523, నిఫ్టీ 122 పాయింట్లు నష్టపోయి 24,918 వద్ద స్థిరపడింది. బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. నిఫ్టీ బ్యాంకు 262 పాయింట్లు క్షీణించి 51,010 వద్ద ముగిసింది.సెన్సెక్స్ 30 స్టాక్స్‌లో టాటా మోటార్స్, ఎస్బీఐ, విప్రో, ఎన్టీపీసీ, ఎల్ అండ్ టీ, మహీంద్రా అండ్ మహీంద్రా, జేఎస్‌డబ్ల్యు స్టీల్, ఇండస్‌ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్స్, రిలయన్స్ వంటి హెవీ వెయిట్స్ టాప్ లూజర్లుగా నిలిచాయి. ఏషియన్ పేయింట్స్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, హెచ్‌యూఎల్, బజాజ్ ఫిన్ సర్వ్, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, కొటక్ మహీంద్రా బ్యాంకు టాప్ గెయినర్లుగా నిలిచాయి. రంగాలవారీగా చూస్తే ఆటో, ఐటీ, పీఎస్‌యూ బ్యాంక్, ఫిన్ సర్వీస్, మెటల్, రియాల్టీ, ఎనర్జీ లాభపడగా, ఎఫ్ఎంసీజీ, వినియోగ రంగాలు నష్టపోయాయి. యూఎస్ వినియోగ ద్రవ్యోల్బణం డేటాకు ముందు పెట్టుబడిదారులు అప్రమత్తత పాటించారని, అందుకే మార్కెట్ నష్టాల్లో ముగిసిందని బొనాంజా పోర్ట్‌ఫోలియో రీసెర్చ్ అనలిస్ట్ వైభవ్ విద్వాని తెలిపారు. ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేటు నిర్ణయంపై యూఎస్ వినియోగ ద్రవ్యోల్బణ డేటా ప్రభావం ఉంటుందన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరొకరికి బెయిల్

**ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడిగా ఉన్న అరుణ్ రామచంద్రన్ పిళ్లై**

**కవితకు సన్నిహితుడిగా ముద్రపడ్డ పిళ్లై**

**గతేడాది కవిత అరెస్ట్ కు కొన్ని రోజుల ముందు పిళ్లై అరెస్ట్**



సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరొకరికి బెయిల్ లభించింది. ఇటీవలే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ మంజూరు కావడం తెలిసిందే. తాజాగా, అరుణ్ రామచంద్రన్ పిళ్లైకి ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ నమోదు చేసిన కేసులో రామచంద్రన్ పిళ్లైకి బెయిల్ లభించింది. అరుణ్ రామచంద్రన్ పిళ్లై హైదరాబాద్ కు చెందిన వ్యాపారవేత్త. పిళ్లై... బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సన్నిహితుడని, లిక్కర్ స్కాంలో కవిత ప్రయోజనాల కోసం పిళ్లై పనిచేశాడని అభియోగాలు మోపారు. ఈ వ్యవహారంలో పిళ్లై ఇండోస్పిరిట్ లిక్కర్ కంపెనీ ఎండీ సమీర్ మహేంద్రు నుంచి లంచాలు స్వీకరించి, ఆ లంచాలను ఈ కేసులో ఇతర నిందితులకు అందించాడన్నది అతడిపై ఉన్న ప్రధాన అభియోగం. కాగా, విచారణ సమయంలో పిళ్లై తప్పుడు వాంగ్మూలం ఇచ్చాడని, సాక్ష్యాధారాలను నాశనయం చేయడంలో అతడి పాత్ర కూడా ఉందని ఈడీ ఆరోపిస్తోంది. పిళ్లైని ఈడీ గతేడాది మార్చిలో అరెస్ట్ చేసింది. పిళ్లైని అరెస్ట్ చేసిన కొన్ని రోజులకే కవితను అరెస్ట్ చేయడం గమనార్హం.

## 'ముంబైతో రోహిత్ ప్రయాణం ముగిసింది'..

# ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు!

**గతేడాది రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించిన ముంబై ఇండియన్స్**

**అప్పటి నుంచి ఆ జట్టులో హిట్‌మ్యాన్ భవితవ్యంపై చర్చ**

**2025 ఐపీఎల్ మెగా వేలం ఉండడంతో తారస్థాయికి చేరిన చర్చలు**

**ఈ క్రమంలో ఈ మాజీ కెప్టెన్‌ను ఈసారి ఎంఐ రిటైన్ చేసుకోదన్న ఆకాశ్ చోప్రా**

**రోహిత్‌కూ ఆ జట్టులో కొనసాగడం ఇష్టంలేదన్న భారత మాజీ క్రికెటర్**



ఐపీఎల్ ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ (ఎంఐ) తో రోహిత్ శర్మకు ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఐదుసార్లు జట్టుకు ఐపీఎల్ ట్రోఫీ అందించిన ఘనత హిట్‌మ్యాన్‌ది. అయితే, గతేడాది ఎంఐ యాజమాన్యం అనూహ్యంగా రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించి హార్దిక్ పాండ్యాకు ఆ బాధ్యతలు అప్పగించింది. అప్పటి నుంచి ముంబైలో ఈ స్టార్ ప్లేయర్ భవితవ్యంపై చర్చ మొదలైంది. వచ్చే ఏడాది మెగా వేలం ఉండడంతో ఈ చర్చలు తారస్థాయికి చేరాయి. హిట్‌మ్యాన్ ఎంఐలో కొనసాగుతాడా ఫ్రాంచైజీ అతడిని వదిలేస్తుందా రోహిత్ వేరే జట్టుకు వెళ్లిపోతాడా అనే పలు ప్రశ్నలు అభిమానులను తొలచివేస్తున్నాయి. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ముంబైలో రోహిత్ శర్మ కొనసాగడంపై తాజాగా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. ఎంఐతో హిట్‌మ్యాన్ ప్రయాణం ముగిసినట్లేనని చెప్పాడు. ఈ మాజీ కెప్టెన్‌ను ఈసారి ఎంఐ రిటైన్ చేసుకోదని పేర్కొన్నాడు.

రోహిత్‌కూ ఆ జట్టులో కొనసాగడం ఇష్టంలేదని చెప్పాడు. ఫ్రాంచైజీ అతడిని విడుదల చేయవచ్చని తెలిపాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో షేర్ చేసిన వీడియోలో ముంబైలో రోహిత్ భవితవ్యంపై చోప్రా ఈ వ్యాఖ్యలు చేశాడు."అతను ముంబైలో ఉంటాడా లేక వెళ్తాడా? ఇది పెద్ద ప్రశ్న. వ్యక్తిగతంగా నాకు తెలిసి అతను ఉండడని భావిస్తున్నాను. మీ పేరు ఎంఎస్ ధోని అయితే.. తప్పకుండా మిమ్మల్ని రిటైన్ చేసుకుంటారని చెప్పొచ్చు. ఎంఎస్ ధోని, చెన్నై సూపర్ కింగ్స్ కథ చాలా భిన్నమైంది. కానీ ఎంఐ పరిస్థితి వేరు. ఇక్కడ స్వయంగా రోహిత్ శర్మ వెళ్లిపోవచ్చు, లేదా ముంబై అతనిని విడిచిపెట్టవచ్చని భావిస్తున్నాను" అని చోప్రా అభిప్రాయపడ్డాడు. "ఏదైనా జరగవచ్చు కానీ, రోహిత్ ముంబైతో ఉంటాడని మాత్రం నేను అనుకోను. నా దగ్గర ఎలాంటి సమాచారం లేదు. కానీ రోహిత్ బహుశా విడుదల అవుతాడని నేను భావిస్తున్నాను. వేలంలో ఏ జట్టు అయినా అతడిని కొనుగోలు చేయవచ్చు. ముంబై ఇండియన్స్‌తో అతని ప్రయాణం ముగిసిందని నేను భావిస్తున్నాను" అని భారత మాజీ క్రికెటర్ చెప్పుకొచ్చాడు.

అదే సమయంలో సూర్య కుమార్ యాదవ్‌ను ముంబై వదిలేస్తుందా అనే ప్రశ్నకు ఆకాశ్ చోప్రా భిన్నంగా స్పందించాడు. సూర్యను ఆ ఫ్రాంచైజీ ఇప్పట్లో వదులుకోదని తెలిపాడు. "మీరు ఏమి అడుగుతున్నారు? సూర్యకుమార్ యాదవ్‌ని ఆ జట్టు వదిలేయడం ఇప్పట్లో జరగదు. అలాగే సూర్య కూడా ముంబైని వదిలిపెట్టడు. ఆ జట్టుతోనే కొనసాడుతాడు" అని చోప్రా చెప్పాడు.

# మలేషియాను చిత్తు చేసిన భారత్.. సెమీఫైనల్‌కు అర్హత



గత నెలలో పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించి ఔరా అనిపించిన భారత హాకీ జట్టు.. అదే ఫామ్‌ను కొనసాగిస్తోంది. ఆసియా దేశాలు తలపడుతున్న ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ 2024లో సెమీస్‌కు అర్హత సాధించింది. బుధవారం(సెప్టెంబర్ 11) మలేషియాతో జరిగిన మూడో లీగ్  లీగ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన 8-1 గోల్స్ తేడాతో విజయం సాధించి పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ టోర్నీలో భారత జట్టుకు ఇది వరుసగా మూడో విజయం.

**మ్యాచ్ ఏకపక్షం**

ఈ మ్యాచ్ అమాంతం ఏకపక్షంగా సాగింది. భారత ప్లేయర్లు వరుస పెట్టి గోల్స్ వేస్తూనే వచ్చారు. మలేషియా తరఫున అఖిముల్లా అనువార్ (34వ నిమిషం) ఏకైక గోల్ చేశాడు. భారత్ తరుపున రాజ్ కుమార్ పాల్ (3), అరైజీత్ సింగ్ హుండాల్ (2), జుగ్రాజ్ సింగ్ (1), హర్మన్‌ప్రీత్ సింగ్ (1), మరియు ఉత్తమ్ సింగ్ (1) గోల్స్ వేశారు.

మొత్తం ఆరు జట్లు తలపడుతున్న ఈ టోర్నీ రౌండ్-రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెప్టెంబర్ 17న ఫైనల్ జరగనుంది.

**ఇండియా, చైనా, పాకిస్తాన్, మలేషియా, జపాన్, దక్షిణ కొరియా.**

# నాకు అక్కడ ఎలాంటి మద్దతు లభించలేదు: వినేష్ ఫోగట్





పారీస్ ఒలింపిక్స్ నుంచి అనర్హత, ఆ తర్వాత జరిగిన పరిణామాలపై స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒలింపిక్స్  అనర్హత తర్వాత ఇండియన్ ఒలింపిక్స్ అసోసియేషన్ నుంచి తనకు ఎలాంటి  సపోర్టు లేదని.. జరిగిన పరిణామాలన్నింటి వెనక రాజకీయాలు నడిచాయని వినేస్ ఫోగట్ అన్నారు. 50 కిలోల వెయిట్ కేటగిరిలో కేవలం 100 గ్రాముల బరువు కారణంగా స్వర్ణం చేజారిందని.. పోటీలో పాల్గొనడానికి అనర్హురాలిగా ప్రకటించిన తర్వాత ఎలాంటి మద్దతు లభించలదేని స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగట్ అన్నారు. బరువును తగ్గించుకునే ప్రయత్నాలు ఫలించలేదని.. అదీకాస్త డీహైడ్రేషన్ కు దారి తీసి ఆస్పత్రిలో చేరాల్సి వచ్చిందన్నారు. ఆ సమయంలో ఇండియన్ ఒలింపిక్స్ అసోసియేషన్ చీఫ్ పీటీ ఉష సంఘీభావం తెలిపేందుకు వచ్చినట్లు వినేష్ ను ఆస్పత్రిలో కలిసి ఆమెతో ఓ ఫొటోను షేర్ చేశారు. అయితే  ప్యారిస్ లో తనకు ఎలాంటి మద్దతు లభించలేదని పీటీ ఉష తనతో ఓ ఫొటోను క్లిక్ చేయడం, సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం రాజకీయంలో భాగమని అన్నారు. అందుకే తాను రెజ్లింగ్ వీడాలని నిర్ణయించుకన్నారు వినేష్ ఫోగట్ అన్నారు.

# ఖాన్‌ల త్రయానికి పోటీగా రణబీర్?

1000 కోట్ల క్లబ్ .. ఇటీవల భారతీయ సినిమాకి 500 కోట్ల నుంచి 1000 కోట్ల మధ్యలో వసూళ్లు సాధ్యమవుతున్నాయి. తెలుగు, కన్నడం, హిందీ చిత్రసీమలు ఈ ఫీట్ ని సాధించాయి. బాలీవుడ్ లో ఖాన్ ల త్రయంలో సల్మాన్ మినహా మిగతా ఇద్దరూ వీటిని అందుకున్నారు. 1000 కోట్ల క్లబ్ అనగానే అమీర్ ఖాన్ దంగల్, షారూఖ్ పఠాన్-జవాన్ గుర్తుకు వస్తాయి. అయితే ఖాన్‌ల నుంచి మునుముందు ఇదే తరహా విజయాలు సాధ్యమేనా? అన్న చర్చా వేడెక్కిస్తోంది. ప్రస్తుత సన్నివేశం చూస్తుంటే, 500 కోట్లు అంతకుమించి వసూళ్లను సాధించే క్లబ్ లలో ఖాన్ లు ఉన్నారు. అమీర్ తదుపరి తారే జమీన్ పార్ సహా సోలో హీరోగా నటించే ప్రాజెక్టుపై దృష్టి సారించాడు. మరోవైపు షారూఖ్ ఖాన్ కింగ్ సహా పఠాన్ 2 పై పూర్తిగా దృష్టి పెట్టాడు. సల్మాన్ ఖాన్ ఆశలన్నీ మురుగదాస్ %-%సికందర్%-% పై ఉన్నాయి. ఇదే సమయంలో రణబీర్ యానిమల్ 2 తో తిరిగి భారీ విజయాన్ని నమోదు చేస్తాడని అంచనా. పఠాన్ 2, సికందర్ చిత్రాలకు భారీ వసూళ్లను సాధించే ఆస్కారం చాలా ఎక్కువ. అదే సమయంలో యానిమల్ లాంటి బ్లాక్ బస్టర్ కి సీక్వెల్ గా రానున్న యానిమల్ పార్క్ కూడా వెయ్యి కోట్ల క్లబ్ ని అందుకునేందుకు ఆస్కారం ఉందని అంచనా. %ూశ్రీంశీ =ఝు౦% - అనిరుధ్ మీద మళ్లీ అదే కంప్లైంట్ అదంతా అటుంచితే... ఖాన్ ల త్రయానికి సందీప్ వంగా అతి పెద్ద పోటీ. అతడు తెరకెక్కించే యానిమల్ పార్క్ పై హైప్ చాలా ఎక్కువగా ఉంటుంది. రణబీర్ కపూర్ తన కెరీర్ బెస్ట్ ని మరోసారి అందుకుంటాడని నమ్ముతున్నారు. సల్మాన్ ఖాన్ కానీ, రణబీర్ కానీ నటించిన సినిమాలేవీ ఇంకా 1000 కోట్ల క్లబ్ లో చేరలేదు. ఆ ఇద్దరూ మునుముందు ఈ ఫీట్ ని అందుకుంటారని అభిమానులు ఆశిస్తున్నారు. ఖాన్‌ల త్రయానికి పోటీగా కపూర్‌ని సందీప్ వంగా నిలబెడతాడతాడని మెజారిటీ వర్గం భావిస్తోంది.



## సంయుక్తా మీనన్ ట్రెండీ లుక్ ప్యూర్ పర్ఫెక్షన్





## జాన్వీ కపూర్ డ్రెస్ ఎప్పుడూ షోస్టాపర్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com